## 113వ అధ్యాయం

# ۱۱۳ ـ بَابُ كَرَاهَةِ النَّفْخِ فِي الشَّرَابِ

# పానీయాల్లో ఊదటం అవాంఛనీయం

٧٦٥ ـ عن أبي سعيدٍ الخدريِّ رضيَ الله عنه أنَّ النبيَّ ﷺ نَهى عَنِ النَّفخ في الشَّرابِ، فقال رَجلٌ: القَذاةُ أراها في الإناءِ؟ فقال: «أَهْرِقْهَا»، قال: إنِّي لا أَرْوَى مِنْ نَفَسٍ وَاحِدٍ؟ قال: «فَأَبِنِ القَدَحَ إذاً عَنْ فِيكَ» رواه الترمذي وقال: حديث حسن صحيح.

765. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) పానీయంలో ఊదటాన్ని వారించారు.

అది విని ఒక వ్యక్తి సందేహపడుతూ "మరి పానీయంలో నలకలు కనబడి తేనో?" అని అడిగాడు. దాని కాయన, "ఆ పానీయాన్ని (కొద్దిగా) పారబొయ్యి" అని చెప్పారు. "ఒక్క శ్వాసలో త్రాగితే నాకు దప్పిక తీరదు" మళ్ళీ అన్నాడా వ్యక్తి. "అయితే శ్వాస తీసుకునేటప్పుడు చెంబుని నోటిదగ్గర్నుంచి ప్రక్కకు తీసుకో'' అని చెప్పారు దైవప్రవక్త (సల్లం). *(తిర్మిజీ - హసన్, సహీహ్)*

*(సుననె తిర్మిజీలోని పానీయాల అధ్యాయాలు)*

### ముఖ్యాంశాలు

పానీయంలో నలకల్లాంటి మలినాలేవయినా పడిపోతే ఆ పానీయంలో ఊదటానికి బదులు అందులోని కొంత పానీయాన్ని పారబోయాలి. అంతకంటే హానికరమైన వస్తువేదయినా పడిపోతే మొత్తం పానీయాన్నే పారబోయాలి. అంతేగాని అందులో ఊదకూడదు. పానీయంలో ఊదటం వల్ల ఎన్నో నష్టాలున్నాయి. ఖరీదైన పానీయాల్లో నలకలు పడిపోతే వాటిని చెమ్చాతో కూడా తీసిపారేయవచ్చు. ఒక నలుసు కోసం మొత్తం పానీయాన్ని పారబోయటం మంచిది కాదు కదా!

ఒక శ్వాసలో తాగితే దాహం తీరదనుకున్నప్పుడు పానీయమున్న చెంబును నోటికి దూరంగా జరిపి మళ్ళీ శ్వాస తీసుకొని త్రాగాలి. ఆ విధంగా మూడు శ్వాసల్లో పానీయం త్రాగటం అభిలషణీయమే కాకుండా దానివల్ల దాహం కూడా తీరుతుంది. అయితే టీ, పాలు

లాంటి వేడిగా ఉండే పానీయాలను గుటకలుగా త్రాగవలసి ఉంటుంది. కాబట్టి వాటిని ఎన్ని శ్వాసల్లోనయినా త్రాగవచ్చు.

٧٦٦ - وعن ابنِ عباسٍ رضي الله عنهما أنَّ النبيَّ ﷺ نهى أن يُتَنَفَّسَ في الإِنَاءِ، أَوْ يُنْفَخَ فيهِ. رواه الترمذي وقال: حديث حسن صحيح.

766. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) పానీయమున్న చెంబులో శ్వాస తీసుకోవటాన్ని లేక అందులో ఊదటాన్ని వారించారు.

(తిర్మిజీ - హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని పానీయాల అధ్యాయాలు)